అక్రమ కేసులను ఎత్తివేయాలి

- మంచిప్ప రిజర్వాయర్ నిర్వాసితులకు అండగా ఉంటాం
- కాంగ్రెస్ కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి


మోపాల్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు


నగరంలో మాట్లాడుతున్న ఏఐపీకెఎస్ నేతలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మంచిప్ప రిజర్వాయర్ నిర్వాసితులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కాంగ్రెస్ కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కెతావత్ యాదగిరి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శనివారం వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. నిర్వాసితులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైళ్లో పెట్టడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. వారిని బేషరతుగా విడుదల చేయాలని, అక్రమ కేసులను ఎత్తేయాలని డిమాండ్‌చేశారు. మంచిప్ప ముంపు బాధితుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. నిర్వాసితులకు కాంగ్రెస్ అండకు లేకుంటే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు బున్నె రవిందర్, నాయకులు సాయిరెడ్డి, వెంకట్రాం, గౌసుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పాత డిజైన్ ప్రకారం పనులు చేపట్టాలి..

మంచిప్ప రిజర్వాయర్ పనులను పాత డిజైన్ ప్రకారం చేపట్టాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రపు సాయాగౌడ్ డిమాండ్‌చేశారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముంపు నిర్వాసితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలని, జైలుకు వెళ్లిన వారిని బేషరతుగా విడుదల చేయాలన్నారు. లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు గంగమల్లు, నారాయణ, మహేష్, గంగారాం, రాజు, గంగన్న, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

రీ డిజైన్ నిలిపివేయాలి..

ఖలీల్‌వాడి: మంచిప్ప రిజర్వాయర్ రీ డిజైన్ నిలిపివేయాలని ఏఐపీకెఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ అన్నారు. నగరంలోని కోటగల్లీలోని ఎన్ఆర్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాత డిజైన్ ద్వారానే రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కమిటీ సభ్యులైన శ్రీనివాస్ యాదవ్, శంకర్, ఈశ్వర్ అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. వీరిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు సాయ గౌడ్, సహాయ కార్యదర్శి రాజన్న, గంగమల్లు, రమేష్, గంగారాం పాల్గొన్నారు.

ఆడపిల్లలను బాగా చదివించాలి


కొండాపూర్‌లో విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్‌వైజర్ ప్రియదర్శిని


ధర్పల్లిలో మాట్లాడుతున్న అధికారులు

సిరికొండ: తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను బాగా చదివించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని కోరారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు, గర్భిణులతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ.. చట్ట ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడ లేదా మగ అని అడగకూడదన్నారు. ఆడ పిల్లలను బతకనివ్వాలని తెలిపారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు..

జాతీయ బాలికా సంరక్షణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సిరికొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందచేశారు.

ధర్పల్లి మండలంలో..

ధర్పల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం సమగ్ర మహిళ శిశు సంక్షేమ (ఐసిడిఎస్) శాఖ ఆధ్వర్యంలో 'ఆడపిల్లలను రక్షిద్దాం'అనే నినాదంతో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బుజ్జి మాట్లాడుతూ.. ఆడపిల్లలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బాలికల్లో పౌష్టికాహార లోపాలను అరికట్టడంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ సుమలత, చైల్డ్‌లైన్ కౌన్సిలర్ జోత్స్న పాల్గొన్నారు.

క్లుప్తంగా

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



సిరికొండ: మండలంలోని సర్పంచ్ తండాలో శనివారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సర్యానాయక్ ప్రారంభించారు. శిబిరంలో 143 మందికి కంటి పరీక్షలు జరిపారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, మెడికల్ ఆఫీసర్ అరవింద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలి



సిరికొండ: మండలంలోని సర్పంచ్ తండాలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని వైఎస్సార్ టీపీ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. తండాలో బాధితులను ఆయన శనివారం పరామర్శించారు. బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు జగదీష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో రక్తదాన శిబిరం

ఇందల్వాయి: ఇందల్వాయి టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో శనివారం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో పలువురు సిబ్బంది, యువకులు రక్తదానం చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇద్రీష్ గౌరి, టోల్ మేనేజర్ చలపతిరావు, ప్రాజెక్ట్ మేనేజర్ గౌరినాయుడు, సిబ్బంది అరవింద్‌కృష్ణ, వీరబాబు పాల్గొన్నారు.

భూకబ్జాపై చర్యలు తీసుకోవాలి



ఖలీల్‌వాడి: నగరంలోని ధర్మపురిహిల్స్ స్మశాన వాటికలో అక్రమ మొరం తవ్వకాలు,భూమికబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కైసర్, కమిటీ అధ్యక్షుడు ఎండీ బషీర్,ప్రధాన కార్యదర్శి ఇస్తామొద్దీన్ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం కలెక్టర్ నారాయణరెడ్డి,సీపీనాగరాజుకు వినతిపత్రం అందజేశారు.స్మశాన వాటిక కబ్జాకు యత్నించిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రం నుంచి సిర్‌పూర్, న్యాల్‌కల్ వెళ్లే ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రొడ్డ ప్రవీణ్ మాదిగ డిమాండ్‌చేశారు. మోపాల్ నుంచి సిర్‌పూర్ వెళ్లే రోడ్డును శనివారం ఆయన పరిశీలించారు. చెరువు కట్టపై రోడ్డు చిన్నగా ఉండటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు.

'కళాశాలల గుర్తింపు రద్దు చేయాలి'

నిజామాబాద్‌అర్బన్: బోధన్‌లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ అడ్మిషన్లు చేపడుతున్న కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు నగరంలోని ఇంటర్మీడియట్ విద్యాశాఖ సూపరింటెండెంట్ శివాజీకి వినతిపత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ.. బోధన్‌లోని పలు కళాశాలలు నారాయణ విద్యాసంస్థల పేరుతో కరపత్రాలు ప్రచురించి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్నారు. ఆయా విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టాలన్నారు. జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా కమిటీ సభ్యుడు సుభోద్, నాయకులు వంశి, శిరీష పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలి

బోధన్‌టౌన్(బోధన్): సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు పెంచి, పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను మంజూరు చేయాలని ఏఐఎస్‌బీ డివిజన్ నాయకులు రాజన్న డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. హాస్టల్స్‌లో వార్డెన్, టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఏసీడీ చార్జీలను వెనక్కి తీసుకోండి

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): ఇప్పటికే విద్యుత్ చార్జీలను పెంచి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డీ విరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏసీడీ చార్జీల పేరుతో మరోభారం వేసిందని, వెంటనే వెనక్కి తీసుకోవాలని జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు దేగాం యాదాగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. కరెంట్ బిల్లులతో పాటు అదనపు చార్జీల పేరుతో రూ.500 కోట్ల వరకు దోచుకుంటున్నారని ఆరోపించారు. అవసరం లేని ప్రాజెక్టులు నిర్మించి ఆ భారాన్ని పలు విధాలుగా ప్రజలపై మోపుతుందన్నారు. కేంద్ర విద్యుత్ నియంత్రణ సంస్థ రాష్ట్రాలపై కఠిన ఆంక్షలు పెట్టాలని, ప్రజలపై ఇష్టారీతిన చార్జీల రుద్దకుండా చూడాలన్నారు. ఏసీడీ చార్జీలను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు నర్సింలు, వినోద్ ఉన్నారు.

నియామకం


రమావత్ లాల్‌సింగ్

నిజామాబాద్‌అర్బన్: టీవీయూవీ (తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జిల్లాకు చెందిన రమావత్ లాల్‌సింగ్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని ఉస్మానియ యూనివర్సిటీలో శనివారం రాష్ట్ర కార్యవర్గం సమావేశం నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు నిజ్జన రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమావత్ లాల్‌సింగ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు.

ఉపాధ్యాయులపై దాడి సరికాదు

నిజామాబాద్‌అర్బన్: స్పౌజ్ బదిలీలు చేపట్టాలని కోరుతూ శనివారం హైదరాబాద్‌లో డీఎస్సీ కార్యలయం ఎదుట ధర్నా చేసిన టీచర్లపై పోలీసులు దాడి చేయడం సరికాదని, హేయమైన చర్య అని తెలంగాణ టీచర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెంట జలందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్నా చేస్తున్న పోలీసులు కేసులు నమోదు చేయడం సక్రమంగా లేదన్నారు. నిరసన వ్యక్తం చేస్తున్న టీచర్లను అరెస్టు చేయడం సరైంది కాదని టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యనాంద్ రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి


ఎంపీ అర్వింద్‌కు వినతిపత్రం అందజేస్తున్న వడ్డెర సంఘ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: బీసీ జాబితాలో వడ్డెరులను బీసీ నుంచి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు నగరంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరివ్రింద్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంపీ అరవింద్ మాట్లాడుతూ.. వాస్తవానికి మీ వడ్డెరలను గతంలోనే ఎస్టీలో చేర్చాలని, ఇప్పటికే ఆలస్యమైందని, ఈ విషయమై పార్లమెంటు సమావేశంలో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు, చైర్మన్ శివరాత్రి అయిలమల్లు, నగర అధ్యక్షులు మొక్కల గోపాల్, నాయకులు పల్లపు రాజ్ కుమార్, వేముల రఘు, వల్లెపు వెంకటేష్, బాబు ఉన్నారు.

బోధన్‌ను జిల్లాగా ప్రకటించాలి



బోధన్‌టౌన్(బోధన్): అన్ని విధాలుగా అర్హత ఉన్న బోధన్‌ను జిల్లాగా ప్రటించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బోధన్‌ను జిల్లాగా ప్రటించాలని బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శనివారం 34వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో బీజేపీ నాయకులు అడ్లూరి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాసిని వినోద్, బీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ధర్మపురి, నాయకులు మిర్జాపురం అరవింద్ తదితరులు పాల్గొన్నారు. దీక్షలను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగారెడ్డి, న్యాయవాది అర్జున్ రాండర్ సందర్శించి సంఘీభావం తెలిపారు.

రోటరీ క్లబ్ ఎక్సలెన్స్ అవార్డుల అందజేత


అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న క్లబ్ ప్రతినిధులు, అవార్డు గ్రహీతలు

నిజామాబాద్ సిటీ: నగరంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ హాజరై, సమాజానికి సేవ చేస్తున్న ప్రముఖులకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, డిచ్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, అధికారులు గంగాకిషన్ తదితరులు అవార్డులు అందుకున్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు సతీష్, కోశాధికారి డాక్టర్ హరిష్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

టెక్నో పార్కు కోసం స్థలాన్ని కేటాయించాలి


ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

బోధన్‌టౌన్(బోధన్) : పట్టణంలో విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం విశ్వకర్మ టెక్నో పార్కు కోసం 2ఎకరాల స్థలాన్ని కేటాయించాలని విశ్వబ్రాహ్మణ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్ల సతీష్ చారీ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో శనివారం వారు బోధన్ ఎమ్మెల్యే షకీల్‌కు, ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేద విశ్వబ్రాహ్మణులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. సంఘ ప్రతినిధులు గణేష్, బాలయ్య, రామాకృష్ణ, రమణ మోహన్, శంకర్ తదితరులు ఉన్నారు.

నిధుల కోసమే ఎమ్మెల్యేను కలిశాం



ఆర్మూర్: ఆర్మూర్ పట్టణ అభివృద్ధి నిధుల కోసమే హైదరాబాద్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని కలిశామని మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్‌మున్ను, కౌన్సిలర్లు పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో శనివారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెడుతున్నామన్నా పత్రికల్లో వచ్చిన కథనాలు అవాస్తవమన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లంతా కలిసికట్టుగానే ఉన్నామన్నారు. కౌన్సిలర్లు గంగామోహన్ చక్రు, ఆకుల రాము, రంగన్న, రవిగౌడ్, మురళీధర్ రెడ్డి, వనం శేఖర్, శాలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయండి

బోధన్‌టౌన్(బోధన్): తమకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని డివిజన్ అండ్ పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషియన్, వైర్‌మెన్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం బోధన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే షకీల్‌కు వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధులు గంగారాంసింగ్, నిమ్మ శ్రీనివాస్, మతిన్ తదితరులు ఉన్నారు.

నవీపేట్ మండల కేంద్రంలో..

నవీపేట్ మండల కేంద్రంలో కొన్నేళ్లుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, వారికి ఇళ్ల స్థలం కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు శంకర్‌గౌడ్ కోరారు. శనివారం నిరుపేదలతో సీపీఎం పార్టీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఆధ్యాత్మికం

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలోని హనుమాన్ ఆలయంలో శనివారం విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ ఉత్సవ సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సాంప్రదాయాలు, సంస్కృతులను పాటించడం అలవర్చుకోవాలన్నారు.

వైభవంగా అన్నపూర్ణేశ్వరి జాతర



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్, సర్పల్లి చెరువుతండాల పరిధిలో గల త్రీహిల్స్ అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయం వద్ద శనివారం జాతరను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి రథోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

లొంకలో ప్రత్యేక పూజలు



సిరికొండ: మండలంలోని లొంక రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘ అమవాస్యను పురస్కరించుకొని పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలు

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. నేడు బోనాల ఊరేగింపు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు సరికాదు

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ ఎమ్మెల్యే షకీల్‌పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవిందర్ యాదవ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన సమావేశం నిర్వహించి, మాట్లాడారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు రైస్‌మిల్స్‌కు వచ్చి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశారని, నివేధికను కలెక్టర్‌కు అందజేశారన్నారు. ఆరోపణలు చేసేవారు జిల్లా అధికారికి రాతపూర్వకంగా తెలియజేస్తే, సమాధానం చెబుతారని వెల్లడించారు. కౌన్సిలర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,050	వెండి (కిలో)	71,000
22 క్యారెట్స్	53,510	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	క్యాప్సికం	30	50
బెండకాయ	70	90	గాజరుగడ్డ	25	40
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	35	50	దోసకాయ	30	50
బీర్నీసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	40	60	గోబిపువ్వు	20	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	45	60
పుదీనా	40	60			

\- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1- వీరసింహారెడ్డి- 1.20,4.25,7.30 10.40
స్క్రీన్-2-వారసుడు- 1.10,7.30,10.40
స్క్రీన్-3- వాల్తేరు వీరయ్య -10.30,1.30 4.30,7.30,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1-వాల్తేరు వీరయ్య -12.30,3.10 7.30,10.50
స్క్రీన్-2-వాల్తేరు వీరయ్య-11.10,9.30
వారసుడు-2.30,6.00
స్క్రీన్-3-వారసుడు-11.40
వీరసింహారెడ్డి -3.10,6.40,10.10
స్క్రీన్-4- వీరసింహారెడ్డి -11.10
పుష్ ఇన్‌బో(ఇంగ్లీష్) 2డీ-2.40,8.25
వాల్తేరు వీరయ్య-5.05
వారసుడు -10.50

దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	ధమాకా
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	ధమాకా
విజయ్	వారసుడు

సంక్షిప్తం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మాక్లూర్: మండలంలోని వల్లభాపూర్, కొత్తపల్లి గ్రామాలలో శనివారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. సర్పంచులు శిలారి మంజుల సుధాకర్, వేములపల్లి సుబ్బారావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పీఎంజేజేవై చెక్కులు..

బాల్కొండ: మండలంలో పలువురు లబ్ధిదారులకు పీఎంజేజేవై బీమా చెక్కులను శనివారం పీఏసీఎస్ చైర్మన్ సురాజ్ రెడ్డి, ఉప సర్పంచ్ కిషన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని వెల్మల్ గ్రామంలో కురుమ ముత్యం అనే బాధిత కుటుంబానికి శనివారం ఆర్మూర్ నియోజకవర్గ కురుమ సంఘం నాయకులు రూ.42వేల ఆర్థిక సహాయం అందజేశారు. సంఘం నాయకులు దేవన్న, అశోక్, సురేష్, ఎంపీటీసీ లింగంపాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌కు 14 అవార్డులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం క్లబ్‌కు 14 అవార్డులు వచ్చినట్లు అధ్యక్షుడు చెన్నరవి శనివారం తెలిపారు. నిర్మల్ జిల్లాలో శుక్రవారం జరిగిన రీజినల్ మీట్ కార్యక్రమం చైర్మన్ లయన్ పిడుగు గంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. వివిధ రంగాల్లో లయన్స్ క్లబ్ నవనాథపురంనకు అవార్డులు అందజేశారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో మాజీ సర్పంచ్ చిలుక కిష్టయ్య స్మారకార్థం నిర్వహించిన ఒపెన్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. చౌలమద్ది జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ. 20 వేల నగదు బహుమతితో పాటు, ట్రోఫీ, రన్నర్ జట్టుకు రూ. 10 వేలు నగదును నిర్వాహకులు అందజేశారు.

నిధులు మంజూరు..

బోధన్ రూరల్ (బోధన్): బోధన్ మార్కెట్ కమిటీ అభివృద్ధి పనుల కోసం వ్యవసాయ శాఖ నుంచి రూ. 37 లక్షలు మంజూరైనట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ వీఆర్ దేశాయి శనివారం తెలిపారు. ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ కృషితో నిధులు మంజూరు కావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

కమ్మర్‌పల్లి: కేరళ రాష్ట్రంలో ఈనెల 26న జరిగే సౌత్ ఇండియా లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన చౌట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం పలువురు దాతలు సుమారు రూ.తొమ్మిదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఎస్ఎంసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘన స్వాగతం



వర్ని: జుక్కల్‌లోని మఠాధిపతి గోవింద్ మహారాజ్ సారంగపూర్ వరకు చేపట్టిన పాదయాత్ర శనివారం వర్ని చేరుకుంది. ఈసందర్భంఆ ప్రజలు మేలు తాళాలతో కోలాటాలతో స్వామీజీకి ఘన స్వాగతం పలికారు. మోస్రా రామాలయంలో నేడు రాత్రి బస చేసి, భజనలు కీర్తనలు నిర్వహించనున్నట్లు భక్తులు తెలిపారు.